తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 20 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

Follow :


# చింతకానిలో 'కృష్ణ' లీలలు

## మద్యం మాఫియా గుప్పిట్లో మండలం.. ప్రైవేట్ సైన్యం పేరుతో గూండాగిరీ!

- న్యాయం కోసం ఫిర్యాదు చేసి నెల రోజులైనా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు
- వైన్ షాపులు, బెల్ట్ షాపుల్లో చిన్నారులకు సైతం మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు
- బాల కార్మిక వ్యవస్థపై చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు
- ఈ అంశంపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు



**చింతకాని, ఏప్రిల్ 19 (జనంసాక్షి)**
చింతకాని మండలం లో మద్యం మాఫియా ఒక కృష్ణుడు కను సైగల్లో నడుస్తుంది. ఆనాటి కృష్ణుడు అక్రమార్కుల బడటం బట్టి నవ సమాజాన్ని నిర్మిస్తే, ఈ కృష్ణుడు అక్రమార్కులతో ఒక సైన్యం ఏర్పాటు చేసుకొని మద్యం మాఫియా మిగతా 2లో

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఆరెంపుల విద్యార్థి



**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 19 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామానికి చెందిన మేడిద అనంతరెడ్డి, లలిత దంపతుల పెద్ద కుమారుడు మేడిద రణధీర్ రెడ్డి జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు అర్హత సాధించాడు.డెహ్రాడూన్‌లో ఈనెల 20 నుండి 23 వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు రణధీర్ రెడ్డిని అభినందించారు. పోటీలలో మంచి ప్రతిభ కనబర్చి విజయం సాధించి గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



వార్తా లోపలి పేజీలో





## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏసీపి వసుంధర యాదవ్

**పెనుబల్లి ఏప్రిల్ 19 (జనంసాక్షి):**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారంశ్రీ రాజ సాయి మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ప్రారంభించారు. శ్రీ రాజ సాయి మందిరం వ్యవస్థాపకురాలు శ్రీమతి చెన్నారెడ్డి విజయ జ్ఞాపకార్థం సాయి మందిరం నిర్వాహకులు చెన్నారెడ్డి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కాకినాడ కిరణ్ కంటి వైద్యశాల సౌజన్యంతో పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అధిక సంఖ్యలోప్రజలు పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు.

# టోల్ ప్లాజా ముసుగులో మృత్యుపాశం

## మాడుగులపల్లిలో సామాన్యుడి ప్రాణాలకు విలువేది?

### టోల్ వసూళ్లలో ఉన్న వేగం సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఏది?

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇలాకాలో ప్రైవేట్ సంస్థల ఆగడాలు పట్టించుకోని అధికార యంత్రాంగం

### బస్టాండ్ లేదు నిలబడడానికి నీడ లేదు మహిళలకు మరుగుదొడ్లు లేవు ఇది మండల కేంద్రమా? నరక ద్వారమా?

**మాడుగులపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):**
**నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో సామాన్యుడి రక్తం ఏరులై పారుతున్నా, టోల్ ప్లాజా నిర్వాహకులకు మాత్రం పైసల కక్కుర్తి తగ్గడం లేదు టోల్ ఫీజు వసూళ్లలో చూపుతున్న అత్యుత్సాహం, ప్రజల భద్రత విషయంలో శూన్యం మండల కేంద్రానికి కేవలం అర కిలోమీటరు దూరంలోనే మరణ మృదంగం వినిపిస్తున్నా, టోల్ యాజమాన్యం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వారి అహంకారానికి పరాకాష్ట**




**ప్రజల ప్రాణాలు తీస్తున్న నిర్వాహకుల నిర్లక్ష్యం!**

జాతీయ రహదారి నిబంధనల ప్రకారం స్థానిక ప్రజల కోసం సర్వీస్ రోడ్డు నిర్మించాల్సిన బాధ్యత టోల్ ప్లాజా నిర్వహణ సంస్థపై ఉంది కానీ, నిర్వాహకులు లాభాల కోసం ప్రజల ప్రాణాలను బలిపీఠంపై ఎక్కిస్తున్నారు సర్వీస్ రోడ్డు లేక గ్రామస్తులు హైవే పైకి వచ్చి మృత్యువాత పడుతున్నారు ఇక్కడ జరుగుతున్న ప్రతి ప్రమాదానికి టోల్ యాజమాన్యమే బాధ్యత వహించాలి మా శవాల మీద మీరు కోట్లు వసూలు చేస్తారా? అని మాడుగులపల్లి ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు

**సర్కిల్‌లో నరకయాతన మహిళల ఆత్మగౌరవం ఏది?**

మండల కేంద్రంలోని ప్రధాన సర్కిల్‌లో పరిస్థితి మరీ దారుణం పేరుకే అది బస్టాండ్ సర్కిల్, కానీ అక్కడ ప్రయాణికులు తలదాచుకోవడానికి కనీసం ఒక రేకుల షెడ్డు కూడా లేదు గర్భిణీలు, వృద్ధులు ఎండలో మాడిపోతూ రోడ్డుపైనే నిలబడాల్సిన దుస్థితి. ఇక మహిళల పరిస్థితి వర్ణనాతీతం కనీసం ఒక సులభ్ కాంప్లెక్స్ కూడా లేకపోవడంతో మహిళలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే, అసలు ఇక్కడ పాలన ఉందా లేదా అన్న

# చింతకానిలో 'కృష్ణ' లీలలు




డాన్ గా ఎదిగి చింతకాని మండలంలో రాజ్యమేలుతున్నాడు. చింతకాని మండలంలో ఉన్న మూడు వైన్ షాపులు సిండికేట్ గా మారి సామాన్య పేద ప్రజలను నడ్డి విరుస్తున్నాయి. రోజంతా కష్టపడ్డ సామాన్యులు సాయంత్రం సుక్కబడితే సుఖంగా నిద్ర పోదామని ఆలోచనతో మద్యం సేవించడానికి వస్తే బెల్ట్ షాపులు వాళ్ళు క్వార్టర్ బాటిల్ పై 40 నుండి 60 రూపాయల వరకు విక్రయించి దోచుకుంటున్నారు.

ఈ విషయంపై జనం సాక్షి లో ప్రత్యేక కథనాలు రావడంతో కొంతమంది స్థానికులు ప్రత్యేకంగా జనం సాక్షి రిపోర్టర్ కు ఫోన్ చేసి మీ కథనాలు బాగున్నాయి ఇంకా మంచి కథనాలు ప్రచురించాలని కితాబిచ్చారు. ఈ సందర్భంగా మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను జనం సాక్షి రిపోర్టర్ తో పంచుకున్నారు. గత రెండు రోజులుగా జనం సాక్షిలో మీరు రాస్తున్న కథనం అక్షర రూపంలో జనాల్లోకి దూసుకుపోతుందని తెలిపారు. జనం సాక్షిలో వచ్చిన కథనంతో ఒక ఆసక్తికరమైన సమాచారం వెలుగులోకి వచ్చింది.

చింతకాని మండలంలో నడుస్తున్న మూడు వైన్ షాపులు కలిపి ఒక ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ ప్రైవేట్ సైన్యం బాధ్యత గ్రామాల్లో తిరుగుతూ బెల్ట్ షాపుల్లో చింతకాని మండలానికి సంబంధించిన మద్యం కాకుండా ఖమ్మం నుంచి తెచ్చిన మద్యం అమ్ముతున్నారా అని తనిఖీలు చేయడం. ఇక్కడ ఒక సందేహం కలుగుతుంది? ఖమ్మం నుంచి వచ్చిన మద్యం, చింతకాని నుంచి వచ్చిన మద్యానికి తేడా ఏమిటి? ఖమ్మంలో వైన్ షాప్ లో మద్యం ఎమ్మార్పీ ధరలకు లభిస్తుంది. కానీ చింతకాని మండలంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు కొనుగోలు చేసే మద్యం ఎమ్మార్పీ ధరల కంటే క్వార్టర్ బాటిల్ పై ?20 అదనంగా విక్రయిస్తారు. ఆ తరువాత బెల్ట్ షాపులు అదే సీసాపై మరో ?30 నుండి ?40 వరకు పెంచి విక్రయిస్తారు. అంటే ఒక క్వార్టర్ సీసాపై సుమారు ?50 వరకు వినియోగదారుడు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. ఈ క్రమంలో మద్యం ప్రియులు ఖమ్మం నుండి మద్యం తీసుకొచ్చి బెల్ట్ షాపుల్లో సేవించిన సందర్భాల్లో, వారు సీసాలు అక్కడే పడేసినట్లయితే, కృష్ణుడు కనుసైగల్లో నడుస్తున్న ప్రైవేట్ సైన్యం తనిఖీలు నిర్వహించి "ఇది ఇక్కడి మద్యం కాదు" అంటూ మొత్తం మద్యం స్వాధీనం చేసుకొని తమ వాహనాల్లో వేసుకొని చింతకాని వైన్ షాపులకు తరలిస్తున్నారని బెల్ట్ షాపుల నిర్వాహకులు వాపోతున్నారు.


**ప్రైవేట్ సైన్యం ఆగడాలకు అదుపు లేదు:**

మద్యం డాన్ కృష్ణుడి కనుసైగల్లో నడుస్తున్న ఈ ప్రైవేట్ సైన్యం ఆగడాలకు హద్దులు లేకుండా పోయాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్ధరాత్రి వేళల్లో ఇళ్లలోకి ప్రవేశించి "ఖమ్మం నుంచి మద్యం తెచ్చారు" అనే నెపంతో తనిఖీలు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని బెల్ట్ షాపుల యజమానులు చెబుతున్నారు. తాము చిన్నపాటి కిరాణా దుకాణాలతో పాటు బెల్ట్ షాపులు నిర్వహిస్తూ కేవలం ?20??30 లాభంతో జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీ ధరలకు మద్యం అందిస్తే తాము కూడా తక్కువ ధరలకు అమ్మగలమని, కానీ వైన్ షాపులే తమకు ఎమ్మార్పీ కంటే ?20??30 అధికంగా విక్రయిస్తున్నాయని వాపోయారు.

అలాగే రామకృష్ణాపురం స్టేజ్ వద్ద (చింతకాని?ఖమ్మం బోర్డర్) ఈ ప్రైవేట్ సైన్యం వాహనాలను ఆపి తనిఖీలు చేస్తూ, భార్యాభర్తలను రోడ్డుపై నిలబెట్టి అవమానిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్నిసార్లు ఖాళీ బాటిళ్లను నెపంగా చూపించి సుమారు ?10,000 విలువైన మద్యం స్వాధీనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

**అధికార పార్టీ సీనియర్ నాయకుడి ఫిర్యాదుకూ స్పందన లేదు:**

ఈ మద్యం మాఫియాపై అధికార పార్టీకి సీనియర్ నాయకుడు నాగినికొండ గ్రామానికి చెందిన చాట్ల చంద్రం తో పాటు మరికొందరు గ్రామస్తులు మార్చి 2న ఖమ్మం ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి . నాగేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కేఎచ్ఎం 026, కేఎచ్ఎం 027 షాపులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్నారులు సైతం మద్యం షాపుల్లో పనిచేస్తున్నారని కూడా ఆరోపించారు. అయితే అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా లేనట్టా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.



**పోలీస్ శాఖపై కూడా ప్రశ్నలు:**

చింతకాని మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు స్పందించడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన పోలీస్ శాఖ ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**చిన్నారులకు మద్యం విక్రయం?**

కొన్ని వైన్ షాపులు, బెల్ట్ షాపుల్లో చిన్నారులకు సైతం మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బాల కార్మిక వ్యవస్థపై చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు ఈ అంశంపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**వివరణ కోసం ప్రయత్నం విఫలం :**

మార్చి 2న చాట్ల చంద్రం ఇచ్చిన ఫిర్యాదు పై పురోగతి తెలుసుకునేందుకు జనం సాక్షి విలేకరి ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి . నాగేందర్ రెడ్డి , సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కు చరవాణి ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ స్పందన లభించలేదు.



## టోల్ ప్లాజా ముసుగులో మృత్యుపాశం

అనుమానం కలుగుతోంది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సొంత నియోజకవర్గంలోనే మహిళల ఆత్మగౌరవం ఇలా రోడ్డున పడటం సిగ్గుచేటు టోల్ నిర్వాహకులారా అధికారులారా సామాన్యుడి ఆగ్రహం ఎలా ఉంటుందో త్వరలోనే చూస్తారు అని మాడుగులపల్లి ప్రజలు హెచ్చరిస్తున్నారు వెంటనే సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించకపోయినా, బస్టాండ్ సర్కిల్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించకపోయినా ప్రజలందరం ఏకమై టోల్ ప్లాజాను దిగ్బంధిస్తాం పనులు మొదలయ్యే వరకు ఒక్క రూపాయి టోల్ కట్టనివ్వం ప్రాణాలు పోయినా సరే, ఈ దోపిడీని అడ్డుకుంటామని స్థానికులు భీష్మించుకున్నారు.

## బాల్య స్నేహితుడికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు

**మునగాల, ఏప్రిల్ 19(జనంసాక్షి):**

మండల పరిధిలోని నర్సింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 నుండి 2003 ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న బాల్య స్నేహితులలో ఒకరైన నరసింహులగూడెం గ్రామానికి చెందిన ఎస్కే రఫీ జీవిత భాగస్వామి ఎస్కే సైదాబీ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆదివారం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు మాటా ్లడుతూ, స్నేహం కన్నా గొప్ప బంధం మరొకటి లేదు అన్నారు. తమతో పాటు చదువుకున్న బాల్య మిత్రులను తమ కుటుంబముగా భావిస్తు న్నామని అన్నారు. బాల్య మిత్రులలో ఎవరికి ఏ కష్టం వచ్చినా గతంలో అండగా నిలిచామని, భవిష్యత్తులో కూడా బాల్యమిత్రులలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతామన్నారు. బాల్య మిత్రుడు ఎస్కే రఫీ కుటుంబానికి మనో ధైర్యాన్ని భరోసాని ఇచ్చారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా బాల్య మిత్రులుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# ఘనంగా నాగార్జున పాఠశాల వార్షికోత్సవం

## సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు

**రామన్నపేట, ఏప్రిల్ 19 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరానికి "ఆరోహణ" అనే థీమ్‌ను ఎంపిక చేశారు. "ఆరోహణ" అంటే విజయపథంలో ముందుకు సాగడం అనే అర్థాన్ని సూచిస్తుంది. ఈ థీమ్ ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. వారి ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటెలిజెన్స్ సీఐ దుబ్బ కిషన్, జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట శేఖర్, డాక్టర్ నాగేశ్వరరావు, పి హెచ్ డి స్కాలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంటూ చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాదించాలన్నారు. పుస్తక పఠనాసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో చదువులో రాణించాలన్నారు. ప్లే వే మెథడ్ విద్యాబోధన ద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకోగలరన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు జిక్ర తబస్సుం,వసుంధర వేదికను పంచుకొని స్కూల్ తో అనుభవాలను పంచుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు వార్షికోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని సమగ్ర అభివృద్ధిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేఖ, ఉపాధ్యాయులు అక్రమ్ ,సంతోష నరసింహ, సంధ్య, విజయ్ శ్రీ, వినిష లత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**ధ్వజమెత్తిన హరీష్: "రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి" - రాష్ట్రవ్యాప్తంగా ఇదే నినాదం!**

**గుర్రంపోడు ఏప్రిల్ 19(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో చేయలేకపోయిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. గుర్రంపోడు మండలానికి చెందిన ఎన్నారై నాగులవంచ నరసింహా రావు పిలుపుమేరకు మండల బీ ఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీష్ రావు పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ తెలంగాణలోని రైతాంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు పరచలేక పోయిందని విమర్శించారు.

రైతులకు ఇవ్వవలసిన రైతు బంధు 20 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని అదేవిధంగా రాష్ట్రంలోని 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని 60 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, పంటల భీమా పథకం ఊసే లేదని ఆయన అన్నారు. 2028లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని,మళ్లీ కేసీఆర్ రావాలని ఆయనే సీఎం కావాలని రాష్ట్రంలోని రైతులందరూ కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరికీ భయపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావ త్ రవీంద్ర కుమార్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, బొల్లం మల్లయ్య, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డిబడుగుల లింగయ్య యాదవ్, కడారి అంజయ్య యాదవ్,పాశం గోపాల్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు, గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళీ అమ్మవారి విగ్రహ పునర్ ప్రతిష్టాపన

**సూర్యాపేట(జనంసాక్షి):** మహంకాలీ అమ్మవారి విగ్రహ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మొదటిరోజు ఆలయం శుద్ధి కార్యక్రమం నిర్వహించి వేద పండితుల ఆధ్వర్యంలో పోతరాజు విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించారు. గ్రామస్తులందరూ మహంకాళి అమ్మవారికి, పోతరాజుకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుండిగాల శివాజీ ఉపసర్పంచ్ అధ్యక్షులు, బొడ్డు రాంబాబు, నక్క శీను, బంటు గోపి, బొడ్డు నవీన్, వనం ప్రశాంత్, నక్క కృష్ణమూర్తి, తాళ్ల రవి,తాళ్ల రాజు, మల్లెబోయిన పవన్, దుండిగల శీను,బొడ్డు శంకర్ బంటు స్వామి,నవీన్ బొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రానికి ఎస్పీఆర్ పాఠశాల 100 కేజీల పెరుగు పంపిణీ

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):** కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి ఆదివారం కొండమల్లేపల్లి ఎస్పీఆర్ పాఠశాల (శ్రీ వెంకటేశ్వర కళాశాల) నిర్వాహకులు 100 కేజీల పెరుగు అందించారు. ఈ సందర్భంగా చలివేంద్రంలో వందల మందికి పైగా పాదాచారులు ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మజ్జిగ పంపిణీ చేశారు. కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఎస్పిఆర్ పాఠశాల నిర్వాహకులను ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఉండడంతో సహృదయులైన దాతలు ముందుకు వచ్చి సహకరించాలని చలివేంద్ర నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సునీత రెడ్డి, విప్లవ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేష్, కెఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ స్వయంబు ఆది జాంబవ' ఆలయ నిర్మాణ చర్చా వేదిక

✧జూన్ 7 నుండి 11 వరకు విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

✧ముఖ్య అతిథిగా సెన్సార్ బోర్డు సభ్యులు బోసుపల్లి ప్రతాప్

✧సృష్టికి మూలపురుషుడు ఆది జాంబవంతుడు: ప్రొఫెసర్ ఎక్కిరాల



**గుండాల, ఏప్రిల్ 20 (జనంసాక్షి):** ఆధ్యాత్మికత, కుల చైతన్యానికి ప్రతీకగా గుండాల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ స్వయంబు ఆది జాంబవ ఆలయ నిర్మాణ పనులపై ఆదివారం నిర్వహించిన చర్చా వేదిక అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని కుల పెద్దలందరూ ఒకే వేదికపైకి వచ్చి, రాబోయే జూన్ 07 నుండి 11 వరకు ఐదు రోజుల పాటు ఆది జాంబవుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

**తరలివచ్చిన ప్రముఖులు:**

నేడు జరిగిన ఈ సన్నాహక సమావేశానికి జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ప్రముఖ పరిశోధకులు ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య, విగ్రహ రూప శిల్పి చింత స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు విగ్రహ శిల్పి వెంకట నరసింహ స్వామి, మాదిగ కుల గురువులు నాద దీపం మహేష్, నాదదీపం మల్లేష్ పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను అందించారు.

**ఆది జాంబవంతుని వైభవం అనంతం:**

ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య మాట్లాడుతూ.. "భూమి ఆవిర్భవించడానికి ఆరు నేలల ముందే జన్మించిన ఆది జాంబవంతుడు ఈ సృష్టికే మూలపురుషుడు. అటువంటి మహా పురుషుని వారసత్వాన్ని ప్రతి గ్రామంలోనూ చాటిచెప్పాలి. ప్రతి ఊరిలో ఆది జాంబవంతుని విగ్రహాలను ప్రతిష్ఠించి మన సంస్కృతిని కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు.

**విజయవంతం చేయాలని కోరిక:**

జూన్ నెలలో జరిగే ఈ ఐదు రోజుల మహోత్స వానికి భారీ ఏర్పాట్లు చేయాలని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని చర్చించారు. ఈకార్యక్రమంలో గుండాల, మాదిగ కుల పెద్దమనుషులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన మరొక కారు వ్యక్తి మృతి

**యాదాద్రి జిల్లా ,తుర్కపల్లి ,ఏప్రిల్ 19 (జనం సాక్షి)** ఆగి ఉన్న కారును వెనక నుండి మరొక కారు ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి, ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నాగారం కు చెందిన చీరాల పవన్ కుమార్ ( 39) తోపాటు తిలక్ కుమార్ లు జగదేవ్పూర్ కు వెళ్తున్న సమయంలో వాసాలమర్రి గ్రామ శివారు ప్రాంతంలో మూత్ర విసర్జన కోసం కారు ఆపి దిగుతున్న సమయంలో వెనక నుండి భువనగిరి నుండి జగదేవ్పూర్ కు వెళ్తున్న జగదేవ్పూర్ నివాసి కొంపల్లి గణేష్ కారు ఢీకొట్టడంతో పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. తిలక్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.





## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన కోదాడ విద్యార్థి

**కోదాడ,( జనం సాక్షి):** సూర్యాపేట టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో అండర్ 11 విద్యార్థులకుచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. కోదాడ తేజ విద్యాలయ విద్యాలయ లో 5వ తరగతి చదువుతున్న పశ్య జతిన్ రెడ్డి 5 పాయింట్లు సాధించి ఉమ్మడి నల్గొండ అండర్ 11 ఛాంపియన్ గా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపీ కావడం జరిగింది.విజేతగా నిలిచిన జతిన్ కు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ , కార్యదర్శి యల్. సతీశ్ కుమార్ ధవన్ పత్రం, జ్ఞాపిక అందజేశారు.ఈ విజయం పట్ల తేజ విద్యాలయ ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోచ్ కొండా నరసింహారావు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మూసి కుడి కాలువ గేటుకు సాంకేతిక లోపం వృధాగా 200 క్యూసెక్కుల నీరు

**పంటలు పూర్తయినా ఆగని ప్రవాహం వానాకాలం సాగుపై ఆయకట్టు రైతుల ఆందోళన**



రైతు అలుగునూరి ఈదయ్య

**మాడుగులపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా కేతపల్లి మండలం పరిధిలోని మూసి ప్రాజెక్టు కుడి కాలువ గేటు సరిగ్గా మూసుకోకపోవడంతో భారీగా నీరు వృధా అవుతోంది యాసంగి సాగు చివరి దశకు చేరుకుని, వరి కోతలు జరుగుతున్న తరుణంలో కాలువలోకి అనవసరంగా నీరు విడుదలవుతుండటంపై ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రాజెక్టు రైట్ కెనాల్‌కు ఉన్న రెండు తలుపుల్లో ఒక తలుపు సాంకేతిక లోపం కారణంగా అడుగు మేర కిందకు దిగడం లేదు దీంతో ప్రతిరోజూ సుమారు 200 క్యూసెక్కుల నీరు నిరుపయోగంగా ప్రవహిస్తోంది ఈ సీజన్‌లో అధికారుల కృషితో సాగునీరు సమృద్ధిగా అంది పంటలు బాగా పండాయని హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రస్తుత నీటి వృధా పట్ల మాత్రం అసహనం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన ఆయకట్టు రైతు అలుగునూరి ఈదయ్య మాట్లాడుతూ ప్రస్తుతం పొలాలు కోతకు వచ్చాయని, ఇప్పుడు కాలువలకు నీటి అవసరం లేదని తెలిపారు ఇదే విధంగా ఎండాకాలం అంతా నీరు వృధాగా పోతే డ్యామ్‌లో నిల్వలు తగ్గి, రాబోయే వానాకాలం సాగుకు నీరు అందడం కష్టమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఇరిగేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన గేటుకు మరమ్మతులు చేపట్టాలని, నీటి వృధాను అరికట్టి వానాకాలం సాగుకు భరోసా కల్పించాలని ఆయకట్టు రైతాంగం డిమాండ్ చేస్తున్నట్టుగా తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం

## ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం







**కొణిజర్ల , (జనంసాక్షి):** కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన గ్రేస్ జనరల్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో వైరా మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ దొంతబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడం అవసరం" అని అన్నారు. కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయాలన్నదే మా లక్ష్యం. ఇలాంటి శిబిరాలను తరచూ నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆరో ధపెడిక్, గైనకాలజీ, నేత్ర వైద్యం, శిశు వైద్యం, దంత వైద్య సేవలను అందించారు. 11వ వార్డు పరిధిలోని సోమవరం గ్రామంతో పాటు మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి హాస్పిటల్ యాజమాన్యం ఉచితంగా మందులు పంపిణీ చేసింది. స్థానికులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్‌లో క్రికెట్ సంబరం

## 20 నుంచి జయచందర్ ఆల్ స్టార్స్ ట్రోఫీ




**ఖమ్మం , ఏప్రిల్ 20, (జనంసాక్షి) :**

తెలంగాణ క్రికెట్ రంగంలో మరో ప్రతిష్టాత్మక పోటీకి రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న "జయచందర్ ఆల్ స్టార్స్ సమ్మర్ క్రికెట్ లీగ్" ఈ నెల 20 నుంచి వరంగల్ వేదికగా ఘనంగా ప్రారంభం కానుంది. యువ ప్రతిభకు వేదికగా నిలుస్తున్న ఈ టోర్నమెంట్ తొలి విడతలో ఆరు జిల్లాల జట్లు సమరానికి సిద్ధమయ్యాయి. కాకతీయ కింగ్స్, మెదక్ మాస్టర్స్, రంగారెడ్డి రేంజర్స్, ఆదిలాబాద్ ఆరోస్, పాలమూరు ఫైటర్స్, ఖమ్మం లయన్స్ జట్లు బరిలోకి దిగుతున్నాయి. వరంగల్ మైదానాలు క్రికెట్ జోష్‌తో కళకళలాడనున్నాయి. ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ప్రతిభావంతులైన క్రీడాకారులతో ఖమ్మం లయన్స్ జట్టు పటిష్టంగా సిద్ధమైంది. అనుభవజ్ఞుడైన ఇమ్రాన్ షేక్ కెప్టెన్‌గా జట్టును నడిపించనుండగా, ఎం. పవన్, సూర్య (కేసీపీ), కరుణాకర్, వరప్రసాద్, సాల్మన్ కీలక పాత్ర పోషించనున్నారు. సూర్యాపేట నుంచి శివచరణ్, ప్రవీణ్, మణికంఠ; మహబూబాబాద్ నుంచి గణేష్, జంషీద్; భద్రాద్రి కొత్తగూడెం నుంచి ఆర్యన్, రిత్విక్, జీవన్, హ్రిషికేశ్, ఉజ్వల్ గణేష్ జట్టుకు బలంగా నిలుస్తున్నారు. జట్టుకు కోచ్‌గా జి. వీరేష్ గౌడ్, సహాయ కోచ్‌గా సుధాకర్, మేనేజర్‌గా జాకీర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , జనరల్ సెక్రెటరీ జి. వీరేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ నరాల నరేష్, జాయింట్ సెక్రెటరీ వి.డి.ఐ రాజీవ్ రాజ్, కోశాధికారి వీర్ల రవి తదితరులు జట్టుకు అభినందనలు తెలుపుతూ, టోర్నమెంట్‌లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఖమ్మం లయన్స్ క్రీడాకారులకు "యువం" సంస్థ తరపున డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డ్రెస్‌లు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మాజీ మంత్రి హరీష్ రావుకు ఘనంగా స్వాగతం



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):** స్థానిక సమస్యలను తెలుసుకోవడం కోసం పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపడానికి నాగార్జున సాగర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలశీతలీకరణకేంద్రంలో ఆదివారం భారీ ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు ఘనంగా స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన నాగార్జునసాగర్ ప్రాంతంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రైతుల సమస్యలు పార్టీ బలోపేతంపై చర్చించటానికి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్, టివిఎన్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, వల్లపు రెడ్డి, కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి సుభాష్ గౌడ్, ముత్యాల సర్వయ్య, నేరేడుగొమ్ము రాములు, రామావత్ దస్రునాయక్, అంజి గౌడ్, కేతావత్ రూప్లా నాయక్, పొట్ట మధు, ఇతర సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి గిరిజన తలపాగా బహుకరించి పూల బొకేను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# బోళ్ళ వీరారెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి

**మునగాల, ఏప్రిల్ 19(జనంసాక్షి):**
ముకుందాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బోళ్ళ వీరారెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. బోళ్ళ వీరారెడ్డి చిన కర్మ కార్యక్రమం ఆదివారం ముకుందాపురంలోని వీరారెడ్డి నివాసంలో పాల్గొని వీరారెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోళ్ళ వెంకటరెడ్డి, మునగాల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నర్రా శ్రీపాల్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు రణబోతు అప్పిరెడ్డి, గోపిరెడ్డి, ఉప్పలయ్య, యం.యస్. విద్యా సంస్థల సీఈవో ఎస్.ఎస్. రావులు పాల్గొన్నారు.





### జిల్లా కాంగ్రెస్ కమిటీలో పదవులు

# సాధించిన వారికి ఘన సన్మానం

**కల్లూరు ఏప్రిల్ 19(జనంసాక్షి) :**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఇటీవల ఏర్పాటు చేసిన పూర్తిస్థాయి జిల్లా కమిటీలో కల్లూరు మండలం నుంచి పదవులు పొందిన నాయకులను కల్లూరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ ,అభివృద్ధిపథకాలను ప్రజల్లో ప్రచారం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామానికి చెందిన శీలం బ్రహ్మారెడ్డి జిల్లా కార్యదర్శిగా, కార్యనిర్వాక సభ్యురాలుగా కల్లూరు పట్టణానికి చెందిన ఇజ్జ గాని శ్రీలత, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కల్లూరు పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ షేక్ సిరాజుద్దీన్ లనునియమించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కమిటీలో పదవులు పొందిన వారిని యం శ్రీనివాసరావు, ఎర్రమల నర్సిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ బాజీ భాయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బూరి కొండయ్య, లక్ష్మీపురం సర్పంచ్ భూక్య రవీంద్రబాబు, యరకరెడ్డి బసివి రెడ్డి, వణుకూరి నర్సింహారెడ్డి, యలమరెడ్డి వెంకట రామిరెడ్డి,శీలం నారాయణ రెడ్డి,నబీ, అప్పయ్య,వేముల కృష్ణ, షేక్.జానీ,అవులూరి శ్రీనివాస రెడ్డి,జక్కు కృష్ణయ్య,అంజమ్మ,శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మాక్సి లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ

# సంఘాల ను బలోపేతం చేయాలి

**తుంగతుర్తి ఏప్రిల్ 19 (జనంసాక్షి)**
ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాలను గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ లు అన్నారు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో దండోరా ఉద్యమ పోరాట ఫలితంగా జాతి ఆత్మగౌరవంతో పాటు 33 సం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకున్నామని తెలిపారు, సబ్బండ వర్గాల ప్రజల కోసం మందకృష్ణ మాదిగ తీసుకునె భవిష్యత్ ఉద్యోమ పోరాటాలకు సబ్బండ వర్గాల ప్రజలు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో మాదిగ కులం 10.3 శాతం ఉన్నదని స్పష్టం అయిందని మాదిగ సామాజిక వర్గానికి న్యాయ బద్దంగా రావాల్సిన 11 శాతం రిజర్వేషన్ ను కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బొజ్జ సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నూతనకల్ మండల అధ్యక్షులు గంగాదారి లక్ష్మీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మద్దిరాల మండల ఇంచార్జి కొడిశాల లింగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేథాశక్తి పెంపొందుతుంది

**జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్**

**సూర్యాపేట(జనంసాక్షి):**
చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేథాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7,11,19 విభాగంలో బాల,బాలికలకు నిర్వహించిన చెస్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసి మాట్లా డారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థు లు సెల్ ఫోన్‌కు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని అన్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్, షీల్డ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కోశాధికారి నవిల వెంకటమురళీ, జిల్లా సంయుక్త కార్యదర్శి గద్దం లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్, చీఫ్ ఆర్బిటర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారావు, నవిల రజిని కుమార్, కాశీం ,కుక్కడపు భిక్షం గౌడ్,ముత్యాల అని ల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా మేదరమెట్ల ఏకగ్రీవ ఎన్నిక

**మునగాల, ఏప్రిల్ 19(జనంసాక్షి):**




తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం జిల్లా పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల్లో మహాసభకు హాజరైన రైతు సంఘం ప్రతినిధులు తనను సూర్యాపేట జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా, కొక్కిరేణి పిఏసిఎస్ చైర్మన్ గా సుదీర్ఘకాలం పనిచేస్తూ మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజాఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ రైతు సంఘం బలోపేతం కోసం పనిచేస్తున్న తనను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న రైతు సంఘం ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగా విప్లవ ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్వహించే రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూక్షేత్రస్థాయిలో రైతుల్ని సమీకరించి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం, కనీసం మద్దతు ధర కోసం, పెండింగ్లో ఉన్న బస్తాకు 500 రూపాయల బోనస్ నిధుల విడుదల కోసం, రైతు బంధు, రైతు బీమా తదితర అంశాలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## భువనగిరి బస్టాండ్‌లో నేడు చలివేంద్రం ప్రారంభం

**శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులకు చల్లని తాగునీటి సదుపాయం**

**భువనగిరి, ఏప్రిల్ 19 (జనంసాక్షి)**




ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి భువనగిరి శాఖ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి కొత్త బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించనున్నారు.ఈ కార్య క్రమాన్ని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించనున్నట్లు సమితి సభ్యులు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ మురళీకృష్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీలతతో పాటు పలువురు ప్రముఖులు, సేవా సమితి సభ్యులు పాల్గొననున్నట్లు తెలిపారు.వేసవి కాలంలో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సమితి సభ్యుడు సోమ కృష్ణమూర్తి వెల్లడించారు.



## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**శ్రమతో సర్వం సాధ్యం**

**సిటీ టాలెంట్ హైస్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు**

**సూర్యాపేట(జనంసాక్షి):**
విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కేంద్రంలో సిటీ టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో గల సిటీ టాలెంట్ హైస్కూల్ లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు.క్రమశిక్షణ, పట్టుదల, స్పష్టమైన ప్రణాళికలతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడేలా ఎదిగి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది మార్కులు కాదన్నారు.నైపుణ్యాలను పెంపొందించుకుంటే నచ్చిన రంగంలో ఉన్నత స్థాయికి చేరవచ్చన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో సిటీ టాలెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, న్యూ విజన్ హైస్కూల్ హెచ్ఎం సుకృత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్వాములవారి లింగోటం గ్రామంలో వడ్ల మార్కెట్ ప్రారంభోత్సవం

**చౌటుప్పల్ ఏప్రిల్ 19(జనంసాక్షి)**
వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ పరిధిలోగల పిఎసిఎస్,ఎఫ్ పి ఓ వారి ఆధ్వర్యంలో స్వాములవారి లింగోటం గ్రామంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ,సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్నగోని అంజయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్,ఉపసర్పంచ్ బాతరాజు ధనంజయ,పాల సంగం చైర్మన్ ఆకుల లక్ష్మమ్మ అశోక్, మార్కెట్ కమిటీ సభ్యులు బోయ వెంకటేష్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, వ్యవసాయ అధికారి నాగరాజు, మన్ను శంకరయ్య, పిఎసిఎస్ కార్యదర్శి రమేష్, ఎఫ్ పి ఓ శ్రఘునందన్ రెడ్డి,జిపిఓ వెంకట రత్నం,మాజీ ఉప సర్పంచ్ గంగాపురం గంగాధర్, నాయకులు బోడిగే ఆనంద్, బాతరాజు వెంకటేష్, వార్డు మెంబర్లు పిట్టల శోభ సదానందం, బాతరాజు పద్మ పక్కీర్, రాధారపు సత్తయ్య, చేగురి లింగస్వామి, ఉప్పు వీరేశం, బాతరాజు లింగస్వామి, చెన్నగోని సుశీల వెంకటేశం, తూర్పింటి సుజాత యాదయ్య, నాయకులు ఢిల్లీ నాగరాజు రెడ్డి, చేవెళ్లి మహేష్, బాతరాజు యాదయ్య, ఉప్పు వీరయ్య, మండల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి హరీష్ రావుకు ఘనంగా స్వాగతం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):**



స్థానిక సమస్యలను తెలుసుకోవడం కోసం పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపడానికి నాగార్జున సాగర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలశీ తలీకరణకేంద్రంలో ఆదివారం భారీ ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు ఘనంగా స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన నాగార్జునసాగర్ ప్రాంతంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రైతుల సమస్యలు పార్టీ బలోపేతంపై చర్చించటానికి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, ఇతర సీనియర్ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షుడు, చెన్నారం గ్రామ సర్పంచ్ రమావత్ తులసీరామ్ గిరిజన తలపాగా బహుకరించి పూల బొకేను అందించి ఘనంగా స్వాగతం పలికారు. వారివెంట బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**చౌటుప్పల్ మండలంలోని 7 గ్రామాల్లో ఐకేపీ సెంటర్ల ఏర్పాటు**

**చౌటుప్పల్, ఏప్రిల్ 19(జనంసాక్షి)**
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మందోల్లగూడెం, స్వాములవారి లింగోటం, నేలపట్ల, జై కేసారం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, గుండ్లబావి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని సూచించారు. గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు రవాణా భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ స్వయంబు ఆది జాంబవ గుడి నిర్మాణ పనులు పరిశీలన

**గుండాల ఏప్రిల్ 19 జనంసాక్షి**



మండల కేంద్రంలోని దేవుని బండపై శ్రీ స్వయంబు ఆది జాంబవ గుడి నిర్మాణంకై గుండాల జాంబవ వారసత్వ కుల పెద్దమనుషులు అందరు కూర్చోని జూన్ 07 నుండి జూన్ 11 వరకు ఆది జంబవుని గుడి నూతన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎక్కిరాల వేంకట నర్సయ్య,జాంబవ విగ్రహ రూప శిల్పి చింత స్వామి ఆర్ఎస్ఎస్ నుండి బోసుపెల్లి ప్రతాప్ విగ్రహ శిల్పి వేంకటనర్సింహ స్వామి మాదిగల గురువులు నందదిపం మహేష్, నందదిపం మల్లేష్ లు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎక్కిరాల వేంకట నర్సయ్య మాట్లాడుతూ సృష్టిలో? భూమి కంటే 6 నేలలు ముందు జన్మించిన ఆది జంబవుడు సృష్టికి మూల పురుషుడు ఆది జాంబవంతుడని అన్నారు మాదిగ కులస్తులు ఏకమై ప్రతి గ్రామలలో ఆదిజంబవంతుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వెంటనే చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన మాదిగ కుల నాయకులు అన్నేపర్తి యాదగిరి సిరిపురం దశరథ అన్నేపర్తి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలం నుంచి ఇరువురికి జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు

❍ భద్రాద్రి డిసిసి లో ప్రధాన కార్యదర్శిగా కాలే ప్రసాదరావు ❍ జిల్లా ఉపాధ్యక్షుడిగా కేసెట్టి ఖాదర్ బాబు





**టేకులపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీలో టేకులపల్లి మండలానికి చెందిన ఇరువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నియమితులయ్యారు. వీరి ఇరువురు గత మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సేవలు అందించిన మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామానికి చెందిన కాలే ప్రసాద్ రావు ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీలోకి ప్రధాన కార్యదర్శిగా స్థానం కల్పించారు. అదేవిధంగా మండలంలోని బోడు ప్రాంతానికి చెందిన కేసెట్టి ఖాదర్ బాబు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రభావం ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం తన వంతు ఎంతో కృషి చేశాడని గుర్తించిన అధిష్టానం జిల్లా కమిటీలో ఉపాధ్యక్ష పదవి కల్పించారు. మండలంలో సామాన్య కార్యకర్తల దశ నుండి మండల, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులతో, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆనాటి రాజకీయ గురువులు గోనెల వెంకటనారాయణ, మాజీ మంత్రులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, సంభాని చంద్రశేఖర్ లతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేసిన ఫలితంగా నేడు జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమించడం పట్ల మండల ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నిమాపక సిబ్బందికి వాసవి క్లబ్ ఘన సత్కారం



**భద్రాచలం ఏప్రిల్ 19 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో అగ్నిమాపక సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అగ్ని మాపక సిబ్బందికి చిరు సత్కారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలను అహర్నిశలు కాపాడుతున్న అగ్నిమాపక సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 1944లో ముంబై డాక్‌యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించారు. అనంతరం భద్రాచలం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ షేక్ ను సిబ్బందిని శాలువాలతో సత్కరించి, ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ షేక్ మాట్లాడుతూ, “మా సేవలను గుర్తించి ఇంత గౌరవం గా సత్కరించడం గర్వకారణ మన్నారు. ఈ ప్రోత్సాహం మాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తూ సమాజానికి ఇంకా మెరుగైన సేవ చేయాలనే తపనను పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ ఉడతా నగేష్ కుమార్, రీజియన్ చైర్మన్ బండారు కృష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ రేపాక సాయి అఖిల్, సభ్యులు తూనుగుంట్ల లీలా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**దేవరకొండ, ఏప్రిల్ 19(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ గుండు సురేష్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవికాలంలో ఎండ తీవ్రత నుండి రక్షణ పొందేందుకు ప్రతిఒక్కరు పుష్కలంగా నీరు త్రాగడం శ్రేయస్కరమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏజెన్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ రఫిక్ అహ్మద్, దీపక్, శ్రీనివాస్, ఆంజనేయులు, పున్న శ్రీను,రంగజనేయులు,కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ హజ్ మొహమ్మద్ అబ్దుల్ సమీ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**




**దేవరకొండ, ఏప్రిల్ 19(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని మదీనా మజీద్ సదర్, హజ్ కమిటీ మెంబర్ అల్ హజ్ మొహమ్మద్ అబ్దుల్ సమీ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో సమీ మృత దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమీ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, జనీబాబా, తౌఫిక్ ఖాద్రీ, పగిడిమర్రి సతీష్ తదితరులు ఉన్నారు.

## శ్రీరాముడిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు పై ఫిర్యాదు

**భద్రాచలం ఏప్రిల్ 19 (జనంసాక్షి)**
భద్రాది కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కుంజా ధర్మారావు ఆధ్వర్యంలో శ్రీరాముడు పై అవమానకర వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పై భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల ఒక ప్రజా వేదికలో పవిత్ర హిందూ ఇతిహాసమైన రామాయణంకు సంబంధించిన వ్యాఖ్యలలో, శ్రీరాముడు ఉత్తర భారతీయుడని, రామ, లక్ష్మణ, సీతలు లంకలో పండ్లు దొంగతనం చేయడం వలన యుద్ధం జరిగిందని చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండటమే కాకుండా, భద్రాచలం వంటి దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ప్రాంతంలో సామాజిక సమైక్యతకు భంగం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకాష్ రాజ్‌పై వెంటనే కేసు నమోదు చేసి, అందుబాటులో ఉన్న వీడియోలు, సోషల్ మీడియా పోస్టులు, ఇతర ఆధారాలను పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలను కించపరిచే విధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గుండాల మండల ఫెర్టిలైజర్ , పెస్టిసైడ్స్ సంఘం అధ్యక్ష ఎన్నిక

**గుండాల,ఏప్రిల్19(జనం సాక్షి);**
గుండాల మండలానికి చెందిన వ్యాపారస్తుల సీడ్స్, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ నూతన మండల కమిటీ ని వ్యాపారస్తులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. మండల అధ్యక్షునిగా తిరుకొల్లూరి వేంకటేశ్వరస్వామి,కార్యదర్శిగా మానాల ప్రభాకర్,గౌరవ అధ్యక్షుడిగా మానాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మాదే మంగయ్య,ఉపాధ్యక్షులుగా చాట్ల సూర్య నారాయణ,బిచ్చల వీరస్వామి,జాయింట్ సెక్రటరీ గా పెంటి వేణు,కమిటీ సభ్యులు గా పాయం నాగభూషణం, ఈసం రాజబాబు లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

### చెరువు తూములను ధ్వంసం చేసిన చేపల కాంట్రాక్టర్

**పాలేరు ఏప్రిల్ (19) జనంసాక్షి:**



చెరువు తూములను ధ్వంసం చేసిన చేపల కాంట్రాక్టర్ తిరుమలాయపాలెం. మండలం బీరోల్ గ్రామంలో భక్త రామదాసు లిఫ్ట్ వలన. చెరువులన్ని నిండు కుండ లాగ ఉన్నవి అందుకే చేపల. కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు తూములు ధ్వంసం చేశారని అధికారులు పోలీసుస్టేషన్.లో పిర్యాదు చేశామని ఇరిగేషన్ ఏ ఇ. రామకృష్ణ పేర్కొన్నారు గతంలో కూడా ధ్వంసం చేశారని వారిపై కేసు. రిజిస్టర్ అయిందని శివ మత్స్యకార సొసైటీ సభ్యులు హరనాథ్. మల్లయ్యలు ధ్వంసం చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. డి ఇ రమేష్ రెడ్డి పోలీస్. అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# డ్రైనేజీ అస్తవ్యస్తం.. జనం బహు కష్టం!

❍మోటకొండూరులో మురుగుమయం.. రోడ్లపై నరకప్రాయం!

❍అండర్ డ్రైనేజీ నిర్మించాల్సిందే సిపిఎం డిమాండ్

**మోటకొండూరు,ఏప్రిల్ 19 (జనంసాక్షి):**
మోటకొండూరు పట్టణ కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు నేరుగా రోడ్లపైకి చేరి గుంతలమయంగా మారుతోందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు నుండి వర్దూరుకు వెళ్లే దారిలో, కట్టే మిషన్ సమీపంలో నీటితో నిండిన గుంతలను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ లేకపోవడం తో ఇంకుడు గుంతలు నిండి మురుగు నీరు బీటీ రోడ్లపైకి ప్రవహిస్తోందని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రోడ్లు పాడైపోయి ప్రజలు, రైతులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గుంతల్లో నిల్వ ఉన్న నీటి వల్ల దోమలు, ఈగలు వ్యాపించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెంటనే అన్ని వార్డుల్లో అండర్ డ్రైనేజీ నిర్మించాలని, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే రిపేర్ చేయించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకు అనిల్, తాడబోయిన కిష్టయ్య, సంగు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

